MANA TASTY TEA
మీరు బిజినెస్ చేయాలి అనుకుంటున్నారా ?
కాని డబ్బులు లేవని భాధపడుతున్నారా ?
ఒక్క ఫోన్ కాల్ చాలు మీ కలల్ని నిజం చేసుకునేందుకు !
అయితే మమ్మల్ని సంప్రదించండి
పెట్టుబడి మాది, లాభం మీది
మరిన్ని వివరాలకు : 9010 222 456
మీ భవిష్యత్తు మొదలుపెట్టే సమయం ఇదే.



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com



BULLITHERA AWARDS 2025
V.B ENTERTAINMENTS
BULLITHERA AWARDS 2025



ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 596 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 26 బుధవారం నవంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం


## డిసెంబరు 6 నుంచి అమెరికాలో నారా లోకేశ్ పర్యటన...

-8 వేల మందితో భారీ సభ!



3

## తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది - కేటీఆర్

3



# రాయలసీమ అభివృద్ధికి 40 వేల కోట్ల ప్రణాళిక

- రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చాలని లక్ష్యం
- 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు కార్యాచరణ
- సీమ ఉత్పత్తులను దుబాయ్ మీదుగా అంతర్జాతీయ మార్కెట్లకు తరలించే ప్రణాళిక
- ఉద్యాన రైతులకు మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం చంద్రబాబు సమీక్ష

రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. పూర్వోదయ పథకం కింద లభించే నిధులను సద్వినియోగం చేసుకొని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటల కేంద్రంగా (హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దేందుకు రూ.40 వేల కోట్ల వ్యయంతో కార్యాచరణను రూపొందించింది. ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 రకాల పంటలు ఈ ప్రాంతంలో పండుతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రైతుల జీవన ప్రమాణాలు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో పూర్వోదయ పథకం కింద రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

**రూ.40 వేల కోట్లతో బృహత్ ప్రణాళిక**

రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లో ఉద్యాన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ భారీ ప్రణాళికను అమలు చేయనుంది. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ ప్రాంతంలోని రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీని ద్వారా 92 క్లస్టర్లలోని సుమారు 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. మిగతాది3వ పేజీలో





## కొత్తగా ఐదు రెవెన్యూ డివిజన్లు, ఒక మండలానికి గ్రీన్ సిగ్నల్

మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబుకొత్తగా ఐదు రెవెన్యూ డివిజన్లు, ఒక మండలానికి గ్రీన్ సిగ్నల్
మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు

మిగతాది3వ పేజీలో

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ఆయన ఆమోదముద్ర వేశారు. మంత్రుల కమిటీ సమర్పించిన నివేదికపై రెండు రోజుల పాటు సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, కొన్ని మార్పులతో ఈ ప్రతిపాదనలను అంగీకరించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి చేరనుంది.



## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు

3

- -పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
- -సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు
- -ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు


VB ENTERTAINMENTS
BULLITHERA AWARDS 2025
&
FNCC
NEW YEAR FEST
DECEMBER 31
FROM 5 PM
GET READY FOR A SPECTACULAR NIGHT!
Bullithera Awards
VIYARA 925 SILVER JEWELLERY
BHAMA EMPORIO




## అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం ఆవిష్కరణ

- ప్రధాని మోదీ, మోహన్ భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణ ఉత్సవం
- పారాచ్యూట్ నిపుణుడిచే ప్రత్యేకంగా తయారైన 22 అడుగుల జెండా
- మందిర నిర్మాణ పూర్తికి గుర్తుగా ఈ కార్యక్రమం
- రామ దర్బార్, సప్త మందిరాల్లో ప్రధాని ప్రత్యేక పూజలు

మిగతాది3వ పేజీలో

# నేడు సాహిత్య-సాంస్కృతిక రంగాన్ని కదిలించబోయే అక్షజ్ఞ సభ:




**- సన్స్ ఆఫ్ సరస్వతి', 'కవిశేఖర', 'అక్షరశతఘ్ని' శ్రీ మనాశ్రీ జన్మదినోత్సవం - మనాశ్రీ పాటల పల్లకి పుస్తకావిష్కరణ**

భగ్యనగరం, నవంబర్ 26, 2025 ౹

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన కవి మనాశ్రీ జన్మదినోత్సవం సందర్భంగా, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అక్షజ్ఞ పబ్లికేషన్స్ ఒక ముఖ్యమైన సాహిత్య%-%సాంస్కృతిక సభను నిర్వహిస్తోంది. మనాశ్రీ పాటల పల్లకి పుస్తకావిష్కరణతో కూడిన ఈ కార్యక్రమం నేడు సాయంత్రం 5 గంటలకు రవీంద్రభారతి తొలి అంతస్తులో జరగనుంది.

అయితే, ఇది సాధారణ వేడుక కాదు. పూర్తి ప్రణాళికను చూస్తే నిర్వాహకులు "సాంప్రదాయ కళలు%-%సాహిత్యం%-%ప్రాంతీయ గుర్తింపులు" అనే మూడు అక్షాలపై స్పష్టమైన దృష్టితో ఈ సభను నిర్మించారు. బిరుదుల ప్రదానం, శాస్త్రీయ కళల ప్రదర్శనలు, వైద్య%- విద్య సినిమా మీడియా రంగాల ప్రముఖుల హాజరుఇవి అన్నీ ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వేదికగా తీసుకెళ్తున్నాయి.

**ప్రధాన భాగాలు**

**- మనాశ్రీ జన్మదినోత్సవం**

**- మనాశ్రీ పాటల పల్లకి పుస్తకావిష్కరణ**

**- వివిధ రంగాలలో సేవలందించిన వారికి బిరుదుల ప్రదానం**

కార్యక్రమ ప్రారంభం

సాయంత్రం సభ ప్రారంభం చి౹౹ నారమామిడి మహాదేవ్ గారి శాస్త్రీయ నృత్యంతో జరుగుతుంది. ఈ ఎంపిక ఒక్కటే నిర్వాహకుల ఉద్దేశాన్ని స్పష్టంగా చెబుతోందిసాహిత్య కార్యక్రమం అయినా, మూలం కళే.

ప్రత్యేక ఆహ్వానితులు

డా. రాయప్రోలు వెంకట కామేశ్వర శర్మ
డా. తనికెళ్ల భరణి
జె.డి. లక్ష్మీనారాయణ, ఐపీఎస్
డా. గజల్ శ్రీనివాస్
డా. పి.ఎల్.ఎన్. కపార్ది
డా. పి. విక్రాంత్ రెడ్డి
డా. ఇజాజ్ హాబీబ్
డా. బాలభద్ర వెంకట రాజు
నిర్మాత వల్లూరి రమేష్
ప్లేబ్యాక్ సింగర్ సింహా
'కళారత్న' భీం
శిల్పి రాజకుమార్ వొడేయార్
ABN ఆంధ్రజ్యోతి వల్లూరి రాఘవరావు
సంగీత దర్శకుడు చంద్రలేఖ

ప్రాంతం నుండి ఆశీస్సులు

కొవ్వూరు మరియు భగ్యనగరంలోని శుభాకాంక్షకులు తమ ఆశీస్సులను అందించారు. మనాశ్రీ రచనలకు గ్రామీణ మూలాలు, నగర సంస్కృతి కలిసిన విభిన్న వర్గాల ఆదరణ ఉందని ఇది మళ్లీ నిరూపిస్తోంది.

కళ-సాహిత్య సమన్వయం

కార్యక్రమంలోని "పల్లకి ఆఫ్ సాంగ్స్" భాగం సంగీత ప్రదర్శనలతో సాయంత్రానికి ప్రత్యేక కళాత్మకతను జోడిస్తుంది. పుస్తకంలోని పాటల్ని సంగీత వేదికపై ప్రదర్శించడం ఈ సభను ఒక నిలిచిపోయే సాంస్కృతిక అనుభవంగా మార్చనుంది.

ఈ సభ సాహిత్య ప్రచారం, సంస్కృతిక విలువల పునరుద్ధరణ, శాస్త్రీయ కళలకు పట్టం కట్టే బహుఆయామిక వేదికగా నిలుస్తోంది. కేవలం ఒక కవి జన్మదినోత్సవం కాదుబీ సాంస్కృతిక చైతన్యాన్ని తిరిగి మధ్య వేదికకు తీసుకొచ్చే సమగ్ర ప్రయత్నం. నిర్వాహకులు అందరినీ ఈ సాంస్కృతిక కార్యక్రమంనికి ఆహ్వానిస్తున్నారు.

## ఈనాడు ఉపన్యాస పోటీల్లో విక్టరీ విద్యార్థుల ప్రతిభ

పాతపట్నం

ఈనాడు, ఈ టీవీ ఆధ్వర్యంలో, విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసెందుకు నిర్వహించిన "నేటి విద్యార్థుల జీవితం పై సెల్ఫోన్ ప్రభావం" అనే అంశంపై ఉపన్యాస పోటీలలో విక్టరీ పాఠశాల విద్యార్థులు తమ వాక్పటిమతో, హావభావాలతో ఉపన్యసించి నిర్వాహకులను ఆకట్టుకున్నారు.విజేతలుగా పి లక్మీ ప్రసన్న, టి జ్యోత్స్న, యస్ జస్మిత లు మొదటి మూడు స్థానాలు సాధించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకర నారాయణ మాట్లాడుతూ ప్రపంచ సమూల అభివృద్ధి కి సాంకేతికత అవసరమని,దాన్ని మంచికి ఉపయోగించాలని తెలిపారు. విద్యార్థులు అదేపనిగా స్క్రీన్ చూడం వలన అనేక మానసిక రుగ్మతలు వస్తాయని ఏ వో శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ ను తమ విద్యాభివృద్ధికి ఉపయోగించాలని, దాన్ని దుర్వినియోగం చేయకూడదని డైరెక్టర్ అప్పారావు, తారకేశ్వర రావు గార్లు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఈనాడు ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కర్నూలు: 'విద్యార్థుల హృదయాలను గెలిచారు...

## -కర్నూలు డీఈవో శామ్యూల్ పాల్

పత్తికొండ టౌన్

క్రిష్ణగిరి :కర్నూలు డీఈవో శామ్యూల్ పాల్ మరోసారి తనదైన శైలిలో విద్యార్థుల హృదయాలను గెలిచారు. మంగళవారం క్రిష్ణగిరి మండలంలోని పలు విద్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. క్రిష్ణగిరిలోని ఓ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థికి స్వయంగా గోరుముద్దలు తినిపించారు. అనంతరం కేజీబీవీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా యూనిటీ మార్చ్ నిర్వహించిన పాతపట్నం NSS సభ్యులు




పాతపట్నం

కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడాశాఖ మార్గదర్శకాల ఆధ్వర్యంలో నిర్వహించిన యూనిటీ మార్చ్/పాదయాత్ర కార్యక్రమానికి ఛైర్మన్ కొరికాన రవికుమార్ మరియు పాతపట్నం జనసేన నాయకురాలు శ్రీమతి కొరికాన భవాని గారి ఆధ్వర్యంలో హాజరైన పాతపట్నం జనసేన నాయకులు పాల్గొన్న ప్రతివారికి సర్టిఫికెట్స్, రిఫ్రెష్మెంట్స్, టీ-షర్ట్స్ %ఁ% క్యాప్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు మరియు జిల్లా కూటమి నాయకులు

## ముందు చూపుతో అబ్దుల్ కలాం స్కూల్లో నవోదయ మోడల్ పరీక్ష.

**అబ్దుల్ కలాం స్కూల్ లో ది. 30-11-25 ఆదివారం ఉదయం 9 గం:లకు టెస్ట్ పరిక్ష.**

వి ఆర్ పురం నవంబర్25

వి ఆర్ పురం మండలంలో అబ్దుల్ కలామ్ స్కూల్ విద్యార్థులకు నవోదయ పరీక్ష నిమితం ముందుగా విద్యార్థుల తెలంట్ పరీక్షించేందుకు ఈ నెల 30 వ తేదీ ఆదివారం పిల్లలకి పరీక్షను ఏర్పాటు చేశారు. చింతూరు డివిజన్ పరిధిలో నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించబడును. డిసెంబర్ 13 న జరిగే నవోదయ ప్రవేశ పరీక్ష వ్రాయు విద్యార్థులకు పరీక్ష విధానం అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ యం. డి. సాదత్ తెలిపారు. పరీక్ష వ్రాయడానికి ఆశక్తి కలవారు 29-11-2015 శనివారం ఉదయం 10 గం:ల లోపు తమ పేర్లను అబ్దుల్ కలాం స్కూల్, వి.ఆర్.పురం నందు నేరుగా కాని ఫోన్ ద్వారా( 7095313079) కానీ నమోదు చేసుకోవాలని సకాలంలో పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే పరీక్ష నిర్వహించ బడుతుందని అబ్దుల్ కలాం స్కూల్ యాజమాన్యం యం.డి.సాదత్ తెలిపారు.

# ఎమ్మెల్యే శ్యాంబాబు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ....

**భక్తుల శరణు ఘోషతో మార్మోగిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం..**

**ఆధ్యాత్మిక వైభవంతో మెరిసిన ఎమ్మెల్యే ప్రాంగణం..**

పత్తికొండ నవంబర్ 25

పత్తికొండ :స్వామియే శరణం అయ్యప్ప%ౌ% హరి హరి వాసనే శరణం అయ్యప్ప%ౌ% అంటూ వేలాదిమంది అయ్యప్ప మాలధారుల ఘోషతో మంగళవారం టిడిపి కార్యాలయం ప్రాంతం ఆధ్యాత్మిక కాంతుల్లో మునిగిపోయింది. పత్తికొండ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తులను అద్భుతమైన భక్తి అనుభూతికి చేరువ చేసింది.కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాన్ని కాశీ-శబరిమలై దేవాలయాల శైలిలో కనువిందుగా తీర్చిదిద్దారు. రంగురంగుల పుష్పాల అలంకరణలు, దీపాలతో ప్రకాశించే మంటపం, దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాల కలసి ప్రాంగణం మొత్తం దివ్యానుభూతిని పాలు పంచాయి.భక్తుల రాకతో ప్రాంతం పురమాయమైనట్టు, ఉత్సవ వాతావరణం గురు స్వాములు ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో పూజలను నిర్వహించటం అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం,నెయ్యాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించిన పదునెట్టంబడి పూజలు అనంతరం పదునెట్టంబడిపై దీపాల ప్రదీపణం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో తేలిపోయారు.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి వేలాదిమంది వేలాదిమందిభక్తులు హాజరయ్యారు. కుటుంబాలతో, మాలలతో, పేటతుల్లితో పెద్ద సంఖ్యలో వచ్చిన అయ్యప్ప



స్వాములు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాగించారు. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో కావలి నియోజకవర్గ ప్రజలంతా ఆరోగ్యం, సుఖశాంతులు, సంపూర్ణ సుభిక్షంతో ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.పడి పూజ అనేది శబరిమలై అయ్యప్పమాలధారి భక్తికి పరమచిహ్నం. పదునెట్టంబడి అనేది కేవలం మెట్లు కాదుప్రతి మెట్టూ ఒక ఆధ్యాత్మిక ప్రమాణం, ఒక నియమం, మనసు శుద్ధీకరణ. శబరిమలై పూజా సంప్రదాయాల్లో దీనికి ఉన్న ప్రాముఖ్యత అపారమైనది" అన్నారు.అయ్యప్ప స్వామి పడి పూజ మనలోని అహంకారాన్ని తొలగించి, శరణాగతి భావాన్ని పెంపొందిస్తుంది. స్వామి కటాక్షం లభిస్తే ప్రతి భక్తుడి జీవితం సుఖసంతోషాలతో నిండిపోతుంది" అని అన్నారు..అయ్యప్ప స్వామి మహిమను అద్భుతంగా వివరించిన ఎమ్మెల్యే మాటలు భక్తులకు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని కలిగించాయి.భక్తులు భారీగా పాల్గొన్నారు.స్థానికంగా ఇంత పెద్ద స్థాయిలో పూజా కార్యక్రమం జరగడం



అరుదని భక్తులు పేర్కొన్నారు.ఆధ్యాత్మికతతో నిండిన అరుదైన పడిపూజుభక్తులకు చిరస్మరణీయం..ఈ మహా పడిపూజ కావలి ప్రాంతంలో ఆధ్యాత్మిక వైభవానికి కొత్త చరిత్రని సృష్టించిందని భక్తులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే పర్యవేక్షణలో ఏర్పాటైన ఈ కార్యక్రమం భక్తులకు ఎనలేని ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది..ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, అన్ని స్థాయిల , వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా పాతపట్నంలో అఖండ ఐక్యత ర్యాలీ

పాతపట్నం నవంబర్ 25

నీలమణి దుర్గమ్మ ఆలయం నుండి %ఖూవీ% ప్లాజా వరకు విశాల ర్యాలీ పటేల్ గారి జయంతి సందర్భంగా... పాతపట్నంలో ఎన్డీఏ శక్తి ప్రదర్శన పటేల్ జయంతి యూనిటీ మార్చ్ భారీ ర్యాలీలో పాల్గున్న ఎచ్చెర్ల శాసనసభ్యులు నడికుడితి ఈశ్వరరావు పాల్గొన్నారు.

"అఖండ భారత్ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్" ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ను స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గమ్మ వారు ఆలయం నుండి కే.ఎస్.ఎం ప్లాజా వరకు భారీ ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు,



మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఐక్యతకు సంకేతంగా నినాదాలు చేశారు.సర్దార్ పటేల్ నిర్మించిన అఖండ భారతానికి ఈ యూనిటీ మార్చ్ అర్పణగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల్లో జాతీయ ఐక్యత, సమగ్రత, సామాజిక సౌహార్దం పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని ఆయన అభివర్ణించారు.ర్యాలీ మొత్తం ఉత్సాహపూరిత వాతావరణంలో, శాంతియుతంగా సాగి, పటేల్ జయంతి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.

# రాయలసీమ అభివృద్ధికి రూ.40 వేల కోట్ల ప్రణాళిక

ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా సాగు నుంచి మార్కెటింగ్ వరకు వివిధ దశల్లో రైతులకు అండగా నిలిచేందుకు రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టనున్నామని, ఇందులో రూ.9,000 కోట్లను సబ్సిడీ రూపంలో అందించనున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

**రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా తీర్చిదిద్దడమే లక్ష్యం**

"రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా తీర్చిదిద్దటమే మన లక్ష్యం. ఈ ప్రాంతంలో మొత్తం 65 రకాల ఉద్యాన పంటలు పండుతుండగా, ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న 18 రకాల పంటలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగును విస్తరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

పంటల నాణ్యతకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి ఆధునిక పద్ధతులు పాటించాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పించి, ఆర్గానిక్ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగాన్ని కూడా అగ్రస్థానానికి తీసుకెళ్లగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అరటి, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమాటా, మిరప వంటి పంటలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

**అంతర్జాతీయ మార్కెట్లకు సీమ ఉత్పత్తులు**

సీమలో పండిన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే ఈ ప్రణాళికలో కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. "రైతులకు అవసరమైన కోల్డ్ చైన్, లాజిస్టిక్స్, రవాణా సదుపాయాలు కల్పించాలి. దుబాయ్ వంటి అంతర్జాతీయ కేంద్రాలకు ఎయిర్ కార్గో ద్వారా మన ఉత్పత్తులను తరలించాలి. అక్కడి నుంచి ప్రపంచంలోని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం సులభమవుతుంది. ఇది సాకారమైతే ఈ ప్రాంత రైతుల భవిష్యత్తు మారిపోతుంది" అని చంద్రబాబు అన్నారు. మారుమూల గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానించడం ద్వారా మార్కెటింగ్ మరింత సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టుల వల్ల రాయలసీమలో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. దీనివల్ల ఉద్యాన సాగు సులభతరమై, రైతుల ఆదాయం పెరగడమే కాకుండా భూముల విలువలు కూడా పెరిగాయని, ఇందుకు తన సొంత జిల్లా అనంతపురమే ఉదాహరణ అని వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# డిసెంబరు 6 నుంచి అమెరికాలో నారా లోకేశ్ పర్యటన.

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ఆయన అమెరికాలో పర్యటించనున్నారు. రాష్ట్రంలోకి కొత్త పరిశ్రమలను ఆహ్వానించడంతో పాటు, ప్రవాసాంధ్రులను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఖరారైన షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా తొలిరోజు డిసెంబర్ 6న డల్లాస్‌లో 'తెలుగు కమ్యూనిటీ విత్ నారా లోకేశ్' అనే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ వంటి నగరాల్లోనూ పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశాలున్నాయి.

ఈ పర్యటనలో భాగంగా డల్లాస్‌కు సమీపంలోని గార్లాండ్‌లో ఉన్న కర్టిస్ కల్వెల్ సెంటర్‌లో ఒక భారీ సభను నిర్వహించనున్నారు. దాదాపు 8 వేల మంది ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, కెనడా నుంచి కూడా పలువురు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, పెట్టుబడులతో భాగస్వాములు కావాలని లోకేశ్ ఈ సభలో ప్రవాసాంధ్రులను కోరనున్నారు. టెక్, ఐటీ రంగాల్లో అవకాశాలు, యువ నాయకత్వం వంటి అంశాలపై చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించినట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ స్ఫూర్తితోనే మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు తాజా పర్యటన చేపడుతున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దెబ్బతో అదానీ, అంబానీలను దాటిపోవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ. 4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ మునిమనవలు, వారి మునిమనవలు కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనుకేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ భూకుంభకోణానికి తెరలేపారని అన్నారు. తక్కువ ధరకు 9,292 ఎకరాలను ధారాదత్తం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇదివరకు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములలో ప్రైవేటు వ్యక్తులు అపార్టుమెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతిస్తోందని అన్నారు. గత ఐదారు దశాబ్దాలుగా హైదరాబాద్ నగరంలో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని ఆయన గుర్తుచేశారు. ప్రజల భూములను తీసుకుని ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చాయని, నగరం విస్తరించడంతో పరిశ్రమలు నగరం మధ్యలోకి వచ్చాయని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీల ఏర్పాటుకు గ్రిడ్ పాలసీని తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ.4 లక్షల కోట్లకు పైగా కుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. 9,292 ఎకరాల భూమిని ధారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని ఆయన మండిపడ్డారు.

తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలదేనని, ముఖ్యంగా విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని అన్నారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు.

అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికి న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణపై బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.

# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అమృత విశ్వ విద్యాపీఠం, కోయంబత్తూర్ వారి వర్చువల్ ల్యాబ్స్ ఆన్లైన్ ట్రైనింగ్ వర్క్ షాప్



కందుకూరు :

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు మంగళవారం కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారంతో, అమృత విశ్వ విద్యాపీఠం, కోయంబత్తూర్ వారి సౌజన్యంతో కళాశాల విద్యార్థులకు వర్చువల్ లాబరేటరీ ప్రయోగాల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. వర్చువల్ ల్యాబ్ అనేది కంప్యూటర్ ఆధారిత సిమ్యులేషన్. ఇది విద్యార్థులు భౌతిక పరికరాల అవసరం లేకుండా డిజిటల్ ఇంటర్‌ఫేస్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రయోగాలు చేసే విధానం. ఈ వర్చువల్ ప్లాట్‌ఫారమ్‌లు శాస్త్రీయ మరియు సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవడానికి, సాధన చేయడానికి మరియు ఎలాంటి ఖర్చులేకుండా ప్రయోగాలను వర్చువల్ పద్ధతిలో చేసుకోవడానికి ఉపకరిస్తుంది. అమృత విశ్వ విద్యాపీఠంకు చెందిన ప్రొఫెసర్ పిఎఫ్ సనీష్ మరియు రీసెర్చ్ అసోసియేట్ ఎన్. నిజిన్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన భౌతిక, రసాయన, జంతు మరియు వృక్ష శాస్త్ర విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ప్రాక్టికల్స్ ను ఈ వర్క్ షాప్ లో సులువైన పద్ధతిలో నేర్పించడం జరిగింది. అత్యంత ఖరీదైన స్పెక్ట్రో ఫోటో మీటర్ లాంటి పరికరాలను వర్చువల్ గా చూపిస్తూ, వాటితో ప్రయోగాలను చేయించడం ఈ యొక్క వర్క్ షాప్ ప్రత్యేకత. జంతు శాస్త్రంలో ఎలుక, కప్ప డిసెక్షన్, బ్లడ్ గ్రూపింగ్, రసాయన శాస్త్రంలో ఎలక్ట్రో కెమిస్ట్రీ ప్రయోగాలు తదితర అంశాలను విద్యార్థులకు సులువుగా కళ్ళకు కట్టినట్లుగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంచి అవకాశాన్ని తమ కళాశాలకి అందించిన కళాశాల విద్యాశాఖకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులకు సులువుగా ప్రయోగాలు చూపించిన అమృత విశ్వవిద్యాలయ ప్రొఫెసర్స్ కు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అమృత వర్చువల్ ల్యాబ్స్ కో- ఆర్డినేటర్ శ్రీ వివి. కృష్ణ శర్మ, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. శ్రీహరి, రసాయన శాస్త్ర అధ్యాపకులు శ్రీ బి. కమల బాబు, డాక్టర్ కె వి పద్మావతి, డాక్టర్ కే.జయ ప్రశాంతి, వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి, శ్రీ బాలు నాయక్, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఐ. అనూష, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి

# దూసుకొస్తున్న 'సెన్యార్' తుపాను..

వాయుగుండం తుపానుగా మారిన తర్వాతే అధికారికంగా పేరు ప్రకటిస్తారు. ఈ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలు, యానాంలో నవంబర్ 29న భారీ వర్షాలు, నవంబర్ 30న అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. అలాగే, నవంబర్ 27, 28 తేదీల్లో ఉరుములతో కూడిన జల్లులు పడొచ్చని హెచ్చరించింది. తమిళనాడులో నవంబర్ 24 నుంచి 30 వరకు పలు దఫాలుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కేరళ, లక్షద్వీప్‌లలో కూడా వర్ష సూచన ఉందని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవుల్లో రానున్న ఆరు రోజుల పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఇదిలా ఉండగా, కొమోరిన్ ప్రాంతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక సమీపంలో మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ వెల్లడించింది

# అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం ఆవిష్కరణ

రామజన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ ఇవాళ ఆలయ శిఖరంపై పవిత్ర కాషాయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ 'ధ్వజారోహణ్ ఉత్సవ్' కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ఈ వేడుకతో ఆలయ నిర్మాణ ప్రక్రియ సంపూర్ణమైంది. ఆలయం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ జెండా 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు ఉంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఒక పారాచ్యూట్ నిపుణుడు దీన్ని తయారు చేశారు. సుమారు 2 నుంచి 3 కిలోల బరువుండే ఈ జెండా, ఎత్తైన ప్రదేశాల్లో బలమైన గాలులను సైతం తట్టుకునేలా రూపొందించబడింది. శ్రీరాముడి సూర్యవంశ వారసత్వానికి ప్రతీకగా సూర్యుడి చిహ్నంతో పాటు ఓం, కోవిదార వృక్షం గుర్తులు ఈ జెండాపై ఉన్నాయి. అంతకుముందు ప్రధాని మోదీ, భగవత్ వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీరామ దర్బార్ గర్భగృహంలో శ్రీరామ లల్లాకు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యకు చేరుకున్న ప్రధానికి ఘన స్వాగతం లభించింది. సాకేత్ కాలేజీ హెలిప్యాడ్ వద్ద సీఎం యోగి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని రోడ్‌షోలో పాల్గొని ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని ఆలయ ప్రాంగణంలోని సప్త మందిరాలను కూడా సందర్శించారు. మహర్షి వశిష్ఠ, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, అహల్య, నిషాదరాజ గుహ, మాతా శబరిలకు అంకితం చేసిన ఈ ఆలయాల్లో ప్రార్థనలు చేశారు. అనంతరం శేషావతార్, మాతా అన్నపూర్ణ మందిరాల్లోనూ పూజలు నిర్వహించారు. ఈ పతాకం కేవలం మతపరమైన భక్తికి మాత్రమే కాకుండా భారతదేశ సనాతన సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నమని నేతలు పేర్కొన్నారు.

# కొత్తగా ఐదు రెవెన్యూ డివిజన్లు, ఒక మండలానికి గ్రీన్ సిగ్నల్

కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు ఏర్పడనున్నాయి. పోలవరం జిల్లాకు రంపచోడవరం కేంద్రంగా ఉండనుంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలతో పాటు, రెవెన్యూ వ్యవస్థలోనూ కీలక మార్పులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సీఎం అంగీకరించారు.

కొత్త రెవెన్యూ డివిజన్లు ఇవే:

- నక్కపల్లి (అనకాపల్లి జిల్లా)
- అద్దంకి (ప్రకాశం జిల్లా)
- పీలేరు (మదనపల్లె జిల్లా)
- బనగానపల్లె (నంద్యాల జిల్లా)
- మడకశిర (సత్యసాయి జిల్లా)

అదేవిధంగా, కర్నూలు జిల్లాలోని ఆదోని మండలాన్ని విభజించి, పెద్దహరివనాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసేందుకు కూడా అనుమతి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రుల కమిటీ ఈ సిఫార్సులు చేసింది. త్వరలోనే ఈ కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన అధికారిక ప్రక్రియను ప్రారంభించి, కార్యాలయాలు, అధికారుల నియామకంపై దృష్టి సారించనున్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని సన్మానించిన వైసీపీ మండల ఉపాధ్యక్షుడు గనిపినేని వెంకటేశ్వర్లు



గుడ్లూరు, : మండలంలోని పూరేటిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూరేటిపల్లి గ్రామానికి విచ్చేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరవుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును వైసిపి మండల ఉపాధ్యక్షులు గణిపినేని వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట పలువురు పూరేటిపల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పండరి బాయి



(18 సెప్టెంబర్ 1928 - 29 జనవరి 2003)
1950లు, 1960లు మరియు 1970లలో దక్షిణ భారత సినిమాల్లో , ఎక్కువగా కన్నడ సినిమాల్లో పనిచేసిన భారతీయ నటి . ఆమె కన్నడ సినిమా యొక్క మొదటి విజయవంతమైన హీరోయిన్‌గా పరిగణించబడుతుంది. ఆమె రాజ్‌కుమార్ , ఎంజి రామచంద్రన్ , శివాజీ గణేషన్ వంటి దిగ్గజాలకు కథానాయికగా మరియు తల్లిగా నటించింది . రాజ్‌కుమార్ తొలి చిత్రం బెదర కన్నప్పలో మరియు శివాజీ తొలి చిత్రం పరాశక్తిలో కూడా ఆమె కథానాయిక . ఆమె కన్నడ, తమిళం, తెలుగు మరియు హిందీ భాషలలో 1,000 కి పైగా చిత్రాలలో నటించింది. తమిళనాడు ప్రభుత్వం నుండి కలైమామణి బాయిని సత్కరించింది .

1943లో కన్నడ భాషా చిత్రం వాణితో సినీ రంగ ప్రవేశం చేయడానికి ముందు, పౌరాణిక కథల ఆధారంగా నాటకాల్లో నటించడం ద్వారా పండరీబాయి తన కెరీర్‌ను ప్రారంభించింది.

ఆమె 1954లో రాజ్‌కుమార్ సరసన కన్నడ చిత్రం బెదర కన్నప్పలో నటించింది. ఈ చిత్రంలో, ఆమె వేటగాడు కన్న (రాజ్‌కుమార్ పోషించిన పాత్ర) భార్య నీల పాత్ర పోషించింది. సంత్ సఖు (1955) మరియు రాయర సోసే (1957) వంటి చిత్రాలలో భూస్వామ్య పితృస్వామ్య భారాలను మోసే "ప్రగతిశీల" ఇమేజ్ ఉన్న స్త్రీ పాత్రను పోషించి ఆమె తనను తాను ప్రధాన నటిగా స్థిరపరచుకుంది . 1959లో, ఆమె తన సోదరి మైనావతితో కలిసి అబ్బా ఆ హుడుగిలో నటించింది . ఈ చిత్రం కన్నడ సినిమాలో ఒక మైలురాయిగా పరిగణించబడుతుంది.

ఆమె కెరీర్ తరువాత పండరి బాయి తనకంటే పెద్ద వయసున్న తారల తల్లిగా నటించింది, వారిలో ఎక్కువ మంది ఆమె తొలినాళ్లలో ఆమెతో కలిసి ప్రధాన పాత్రలు పోషించారు.

అవార్డులు మరియు గౌరవాలు

- పురాణ నటి గౌరవార్థం కర్ణాటక రాష్ట్రంలోని %×ఠ%వ తరగతి కన్నడ భాషా పాఠ్యపుస్తకంలో "గుణసాగరి పండరీ బాయి" అనే పాఠం జోడించబడింది.
- 2001 - ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ - లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు
లి 1994-95 - కర్ణాటక ప్రభుత్వం నుండి డాక్టర్ రాజ్‌కుమార్ జీవిత సాఫల్య పురస్కారం
- 1968%-%69 - ఉత్తమ సహాయ నటిగా కర్ణాటక రాష్ట్ర చలనచిత్ర పురస్కారం - నమ్మ మక్కలు
- 1967%-%68 - బెల్లి మోడా చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా కర్ణాటక రాష్ట్ర చలనచిత్ర పురస్కారం
-1965 - తమిళనాడు ప్రభుత్వం నుండి కలైమామణి అవార్డు

- ఎం. నాగేంద్ర ప్రసాద్

# వీరు వీరోచితంగా వెళ్ళాడు!

ఆయన అలవోకగా
రైళ్ల మీద నుంచి గంతేశాడు..

వంతెనపై నుంచి అమాంతం
రైలు పైకి దూకేసి
నడుస్తున్న రైలుపై
స్టైల్ గా నిలబడ్డాడు..

మంటల్లో చిక్కుకున్న రైలులో
ఎన్నెన్నో విన్యాసాలు చేశాడు...

తాళ్లకు వేలాడుతూ విలువైన వజ్రాన్ని
చులాకుగా దొంగిలించాడు..

అమితాబ్ భుజాలపై ఎక్కి
మోటార్ సైకిల్ పై
వీరవిహారం చేశాడు..

గబ్బర్ సింగ్ అంతటి విలన్ని
మిత్రుడు జై లేకుండానే..
తుదముట్టించేసాడు..
ప్రాన్..అజిత్..మదన్ పురి.. అమ్రిష్ పురి
మొదలుకుని
ఎందరెందరు విలన్ల
ఆటకట్టించేశాడో..

ఇక మీనాకుమారి మొదలు
బోలెడు మంది హీరోయిన్లతో
ఆడాడు..పాడాడు..గెంతాడు..
కథలు నడిపాడు..
వ్యక్తిగతంగానూ నడిపించాడు..

అలాంటి హీరో..
మొన్నటి హీమాన్..
కుర్ర హీరోలకు పాజీ..
భారతీయ సినిమాలో
ఒక గొప్ప పేజీ..
మన ధరమ్ జీ..!

వెళ్ళిపోయారు..
వెండి తెరపై తన అందమైన
సంతకాన్ని వదిలి..
306 సినిమాల
చారిత్రక పుస్తకాన్ని
అభిమానులకు అప్పగించి..

పదిహేను రోజుల క్రితమే
అనుకున్నా..ఆగింది..
ఇప్పుడు అనివార్యమైంది..
ఎంత హీరో అయినా
మరణాన్ని జయించలేడుగా..
పోరాటం తన సహజ లక్షణం..
అలాగే మృత్యువుతోనూ
పోరాడాడు..
ఓడాడేమో కాని
అదెప్పుడో కోట్లాది హృదయాలను
గెలిచాడు..
హీరోగా నిలిచాడు..
నిలిచే ఉంటాడు..

ఏ దోస్తి హం నహీ చోడెంగీ..
చోడెంగీ దం మగర్..
తేరే సాథ్ నా చోడెంగే..!

అంటూ మనందరి మనసుల్లో
ఎప్పటికీ ఉంటానని చెబుతూ
మరీ వెళ్ళాడు జగ్నూ..

ఇప్పటికీ కళ్ల ముందు కదలాడే
ఆ బుల్లెట్టు బండి..
అమితాబ్ భుజాలపై ఎక్కి
విన్యాసాలు చేసిన ధర్మేంద్ర..
షోలే హీరో ద్వయం..
జై..వీరు..
ఏం జోరు..
కొట్టకుండా బోరు..
కలెక్షన్ల హెూరు..!

ధర్మేంద్ర..ధరమ్ జీ..
ఫూల్ ఔర్ పత్తర్..
యాదోంకీ బారాత్..
ఇలా ఎన్నో జ్ఞాపకాలు..
అన్నిటినీ మించి
డ్రీమ్ గర్ల్ నే పడేసిన
లవర్ మ్యాన్..
అంతటి సుందరిని
మారు మనువాడిన హీమాన్..!

ధర్మేంద్ర..హేమామాలిని..
బాలీవుడ్ హిట్ పెయిర్..
ఎన్ని సినిమాలో..అన్ని హిట్లు..
రాజాజానీ..సీతా ఔర్ గీతా..
షరాఫత్..నయా జమానా..
తుమ్ హసీన్ మై జవాన్..
చరస్..షోలే..
ఇన్ని సినిమాల్లో నటించాక
పడకుండా ఉంటుందా ప్రేమలో
ధరం చూసాడు
తనకు తగిన జోడీ
ఆ అందాల భామలో..!

యాక్షన్..కామెడీ..లవ్..
షోలేలో జై మరణించినప్పుడు
చూపించిన విషాదం..
ఏది చెయ్యలేదు ధర్మేంద్ర..
ఏం చేసినా సక్సెసే
ఆయన ముద్ర..
ఇప్పటికీ హుషారే..
ఎప్పటికీ పారాహుషారే..!

ఇంత చేసాక..
ఇన్ని సాధించాక..
రాకుండా ఉంటుందా
జీవిత సాఫల్య పురస్కారం..
తన హీరో
దిలీప్ చేతుల మీదుగా..
అంతటి దిలీపే అన్నాట్ట..
ధరమ్ అంత అందంగా
నేనెందుకు పుట్టలేదని..
అదే ధర్మేంద్రలోని మెరుపు..
ఈ కవితకి కొసమెరుపు..!

మనిషై పుట్టాడు..
నటుడిగా మెరిశాడు..



హీరోగా మురిపించాడు..
మరణంలోనూ హీరోనే అని
నిరూపించాడు..
ఇప్పుడు ఇంద్రుడినే
సవాలు చెయ్యడానికి
బయలుదేరాడు ధర్మేంద్రుడు!

ధరంజీ లేరనే వార్త
జీర్ణించుకోడమే కష్టం అనుకున్నా..
జాతస్య హి ధ్రువో మృత్యు..
ధ్రువో జన్మ మృతశ్యచ..
తను మళ్ళీ వచ్చేవరకు
అలాగే ఉండమని..
కలలరాణి మాలినికి..
మిత్రుడు అమితాబ్ కు..
చెప్పి మరీ వెళ్ళాడు..
వీరూ..!
ధర్మేంద్రకు నివాళి అర్పిస్తూ..









Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com